


# తద్ధర్మం

మారేమండ సీతారామయ్య

ఆస్పత్రి అంతా కోలాహలంగా ఉంది.

నర్సుల కేకలు, వార్డుల ప్రేల చప్పుళ్ళు, కాసేపట్లో చెప్పే ట్రాలీ శబ్దాలు, రోగులను పరామర్శించడానికి వచ్చిన బంధువుల పలకరింపులతో కొన్ని వార్డులు హడావిడిగా ఉన్నాయి.

కేసులను తీరిగ్గా స్టడీ చెయ్యడానికి వచ్చిన హౌస్ సర్జన్లు, రౌండ్సులో ఉన్నప్పుడు ప్రొఫెసర్ ఎదుట రాసుకోకుండా వదిలేసిన పాయింట్లనూ, కేసు షీట్స్ పరిశీలించి నోట్ చేసుకుంటున్నారు.

సింహాచలం పెద్ద గేటు దగ్గరకు వచ్చింది.

అందరి దగ్గరా నిర్మొహమాటంగా 'గేటుసుంకం' వసూలు చేసే గేట్ మెన్ 'సాంబ' తన ఇరవై ఏళ్ళ సర్వీసులో నోరు తెరచి ఏ నాడూ పైసా అడగ లేదు. తను 'రౌండ్' పూర్తి చేసుకు రాగానే సహాయం అక్కర్లేని పైకాన్ని అతని చేతిలో పెట్టనివారు లేరు. అలాంటివాడికి చెల్లించవలసిన 'గేటు సుంకం' గా తానెప్పుడూ భావించలేదు. లోపల అడుక్కోవటానికి హెడ్ నర్సుకు తను కలెక్షన్లలో వెయ్యి శాతం ఇవ్వగా లేంది గేట్ మెన్ కు ఒక పాతిక డబ్బులు పారేస్తే పోయే దేముంటుంది? అందుకు సీతాలెప్పుడూ బాధ పడుతూ అలాంటి డబ్బు చెల్లించ లేదు. పైగా పిల్లల కలవాడు. చాలీ చాలని జీతం.

"ఏటి సింహాచలం? రెండ్రోజుల నుంచి కనపడ్డం లేదు? ఏటి సంగతి?"

‘‘ఏటుంది లే నాకా? రెండ్రోజుల నుంచి నేను లేను. నడుం నొప్పి.’

‘ఇదా సింహాచలం! ఈ రెండ్రోజుల నుంచి నువ్వు రానేదని జోగులు లోపలి కెళ్ళి అడుక్కోవాలని తెగ చూసింది.’

‘ఏటి లోపలి కెళ్ళిందా?’

‘నే వుండగానా? తరిమేసా లేదే’

‘తప్పేనాద్ది. పేషెంట్లని చూడ్డానికి వచ్చే వాళ్ళ నించె కాకుండా లోపలికి జొరబడి పేషెంట్ల నుంచికూడా అడుక్కుందా మనే చూస్తుందా? అయినా నువ్వుండగా దాని తలవేటి, పిస్తీపావ.’

సింహాచలం లోపలికి అడుగేసింది.

తన వయస్సు ఇప్పుడు ఏభై దాటుతోంది. ఇరవై ఏళ్ళ నుంచి తన యీపారానికి డోకా లేదు. లేని తన వారసురాలిని లోపలకు పోనివ్వడు నాయి. ఏటో మహాత్మ్యంలాగా రోజులు గడిచి పోతున్నాయి. కాలం ఎన్ని మలుపులు తిరిగినా, తన బతుకు యథాతథం.

ప్రహారీ గోడ అంచు చివరికి వచ్చి చూసింది. వరుసగా పెద్దాల దుకాణాలు. ఇరవై ఏళ్ళ నుంచి తను చూస్తూనే ఉంది. పల్లాగం వరుసకల్లా పెట్లాలు కడతాడు. కిందపరచిన సిట్లో కూర్చుని అవి అమ్మి పైసలు క్యాష్ బాక్సులో వేసుకుంటాడు. తాయాలు బోసలో సీలింగ్ ఫ్యాను కింద తాయాలు కూర్చుని డబ్బులు. మనాలు చేస్తే, నాచారం లొట్టలు తయారు చెప్తుంది.

ఇంకో పక్కగా బీచ్ రోడ్ ఉంది.

అందమైన కార్లలో ఖరీదైన మనుషులు వచ్చిపోతూ వెళ్ళిపోతున్నారు. బీచ్‌లో సదా ఆనందం తాండవిస్తుంది. యౌవనం కేరింతలు కొడుతుంది. ఉత్సాహం ఉరకలు వేస్తుంది. ఆ వాతావరణానికి తగ్గట్టే సముద్రంకూడా ఉప్పొంగి కెరటాలను తీరానికి తరుముతుంది. ఇరవై ఏళ్ళ నుంచి అదే వాతావరణం.

జోగులు రోడ్డు పక్క కూర్చుని వచ్చే పోయే వాళ్ళ నుద్దేశించి పెద్దగా అరుస్తూ అడుక్కుంటూంది.

వరండాలోకి నడిచింది సింహాచలం.

హెడ్ నర్స్.

‘దండాలమ్మగారూ.’’

‘‘రెండ్రోజుల నుంచి ఏమై పోయావే, నిన్నే రెండు పెద్ద కేసులు డిశ్చార్జి అయిపోయాయి. పనిలేక ఖాళీకైనా వచ్చావు. మొత్తం ఎనిమిది కేసులు డిశ్చార్జ్ అవుతున్నాయి. జాగ్రత్తగా మసులుకో.’’

హెడ్ నర్స్ ముందుకు వెళ్ళి, రెండడుగులు వెనక్కి వేసి ‘అన్నట్టు వెళ్ళేటప్పుడు మరిచిపోకుండా కనిపిస్తావుగా’ అంది.

‘అలాగే నండి అమ్మగారు’.

హెడ్ నర్స్ చకచకా వెళ్ళిపోయింది.

డిశ్చార్జ్ అవుతున్న కేసుల వివరాలను చెప్పినందుకు తన కలెక్షన్లలో సగం ఆమెకు ఇవ్వాలి. ఎదురు తిరిగితే అంతే. మరునాడు వార్డులలో తిరిగే అవకాశం ఉండదు తనకు. అయినా హెడ్ నర్స్ మాత్రం ఏం చేస్తుంది? ఎదిగిన ఆడపిల్లలు గుండెల మీద కుంపట్లలా రాజుకున్నారు. వాళ్ళకి పెళ్ళిళ్ళు కావాలి. అంటే లేసి అల్లుళ్ళను కొనాలి. ఆ తాహతేది హెడ్ నర్సుకు? సంపాదించే జీతంతో రెండుపూటలా ముగ్గురు కడుపులు నిండడమే గగనమై పోతుంటే పెళ్ళిళ్ళు ఎలా చేస్తుంది? అందుకే ఈ డొంక తిరుగుడు సంపాదన.

సంభయ్యాని బెడ్ దగ్గిరికి వెళ్ళింది. కాలు విరిగిన సోమయ్య బాగుపడి ఇంటికి వెళ్ళి పోతున్నాడు. పెళ్ళాం బిడ్డలు, బంధువులు చుట్టూ మూగారు. సామాన్లు సర్దే హడావిడిలో ఉన్నారు. తను తొందరపడి వెళ్ళకపోతే జారిపోతారు.

‘దండాలండీ బాబయ్యా.’

‘ఏవే మూసిలీ! రెండు రోజుల నుండి కనిపించడం లేదే?’

‘నడుం నొప్పండి. ఇయ్యాళ ఎళ్ళి పోతున్నారంటగా హెడ్ నర్సమ్మ చెప్పింది.’

కబుర్లు చెబుతూనే సోమయ్య సామానులు సర్దడం ప్రారంభించింది సింహాచలం మంచం పక్క ఉన్న తువ్వాలు ఎత్తి పారేసింది. ఫ్లాస్కు కడిగేసింది. దుప్పటి మడత పెట్టి సంచీలో పెట్టేసింది.

సీసాలు శుభ్రం చేసింది.

సోమయ్య భార్య ఒక పావలా తీసి సింహాచలం చేతిలో పెట్టబోయింది.

‘అమ్మమ్మ ఎంత పని. అయ్యగారు బాగై సవ్యంగా ఇంటి కెడుతున్నారు. సంతోషంగా, ఆనందంగా అయన చేత్తో ఇయ్యాల —నేనో పూట తిండి తినాల’

సోమయ్యకు విషయం అర్థమయింది ఒక రూపాయి ఇవ్వు అన్నట్టు భార్య వైపు చూశాడు.

రూపాయి తీసి ఇవ్వబోతే తీసుకోలేదు.

‘‘నానేటి ముష్టి ముండననుకొన్నారా? వద్దులే ఉంచండి’ అంది రెండు రూపాయలు ఇవ్వబోయింది సోమయ్య భార్య.

‘నానేటి డబ్బు మడిసిననుకొన్నారా? అయ్యగారి చేత్తో ఇయ్యాల. మహా పెసాదంగా నే తీసుకోవాల’

సోమయ్య ఉబ్బి తబ్బిబ్బయిపోయాడు.

‘‘నాకు తెలుసు నీవు చేతికి ఎముకలేదు’ డబ్బు తీసుకుంటూ అంది.

పది నిముషాలలో మరో చోటికి వెళ్ళింది. రెండు గంటలలో మొత్తం ‘రౌండ్స్’ పూర్తిచేసి పదహేను రూపాయలు సంపాదించింది. హెడ్ నర్సును కలుసుకొని ఆమె ‘వాటా’ ఇచ్చేసింది.

గుడిసెకు బయలుదేరే ముందు మూడో వార్డుకు వెళ్ళింది. అక్కడ —

పెద్ద సింహాచలం 80 వ బెడ్‌లో లేవలేని స్థితిలో పడుకొని ఉంది. ఆత్రంగా వెళ్ళింది.

‘అప్పా! అప్పా! నేను సింహాచలాన్ని.’

పెద్ద సింహాచలం నీరసంగా కళ్ళు తెరిచింది.

‘వచ్చావా? రెండు రోజుల నుంచి కూడే లేదు. ఇట్టాగే పడుకున్నా!

జారేసింది సింహాచలానికి. నాకు నడుం నొప్పి రాదేటనుకున్నావు. రాత్రికి కూడెట్టుకొస్తాలే ‘ఏటో,


## వరుడు కావలెను

వయస్సు 30 సం. లు, ఎరుపు చాయ, పచ్చటి శరీరము, 4 అ. 8 అం. ల ఎత్తు గల, నెలకు 700/– రూ. సంపాదించు యువతికి కులం పట్టింపులేని 35 సం. ల వయస్సు గల ఆంధ్ర హిందూ వరుడు కావలెను. దుర్గాపూర్, బొకారో, జంషెడ్‌పూర్, రూర్కెలా వంటి స్టీల్ ప్లాంట్ల టౌన్‌షిప్‌లలో పనిచేయు చున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కులము పట్టింపులేదు. బాక్సు నం. 172, కేరాఫ్ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, దోమల్‌గూడ, హైదరాబాద్—500 029 కు వ్రాయండి.



## మంచి పుస్తకాలు

1. జీవితరహస్యాలు:- దివ్యకామసూత్రాలు. రూ. 5
2. యువతి:- దాంపత్యరహస్యాలు. రూ. 5
3. సంతానము:- గర్భనిరోధ మార్గాలు. రూ. 5
4. చేతిపనులు:- సంపాదన మార్గాలు. రూ. 5
5. అద్భుతహాస్యకథలు:- నవ్వటానికి. రూ. 5
6. రసికత్రయకథలు:- శృంగారహాస్యం. రూ. 5
7. మాస్వప్నఫలితాలు:- స్వప్నాలడిక్షనరీ. రూ. 5
8. మానసికశక్తులు:- అన్ని అక్షరాలతో. రూ. 5
9. మంత్రశక్తి:- వివిధసాధనరహస్యాలు. రూ. 5
10. ఐదువైద్యవిధానాలు:- అన్నిరోగాలకువివిధమందులు. రూ. 6
11. ఆహారవైద్యము:- ప్రకృతిఆహారమార్గాలు. రూ. 10
12. మూలికావైద్యము:- అందరికితెలిసినమొక్కలతో. రూ. 10
13. దైవదర్శిని:- బాధలవిముక్తికిదైవరహస్యాలు. రూ. 10
14. వ్యవహారదర్శిని:- నిత్యవ్యవహారవిధానబోధిని. రూ. 10

రూ. 20. ఆపైవిలువ ఆర్డర్లకు వి.పి. పోస్టుఖర్చులు ఉచితం అంతకన్నా తక్కువ ఆర్డర్లకు పోస్టేజి రూ. 4 అదనం

దేశసేవ ప్రచురణలు

5/3 ఆర్.టి. సంజీవరెడ్డినగర్ కాలని, హైదరాబాదు-4




ఓపికున్న వాళ్ళ నవ్వంటే మండిపడేదాన్ని! ఇయ్యాళ నువ్వే దిక్కయ్యావు'

'అయ్యన్నీ తలుసుకొని మనసు పాడుచేసుకోకు. పొద్దెక్కింది. తొందరగా కూడట్టుకొస్తానే.'

సింహాచలం బయటకు వచ్చింది. పెద్ద సింహాచలానికి ఎవరూ లేరు! అంతకుముందు తనలాగే అది వాళ్ళఊర్లో తానిప్పుడు చేస్తున్న వ్యాపారాన్ని చేసేది. అప్పుడు తాను బయట కూర్చుని అడుక్కునేది. పెద్ద సింహాచలం మంచం పట్టగానే తాను లోపలికి ప్రవేశించింది. తన వృత్తికి పెద్ద సింహాచలమే మార్గదర్శి. అందుకే దానికి రెండుపూటలా తిండి పెడుతూంది.

సింహాచలం గుడిసెకు చేరే వరకి బాగా పొద్దు పోయింది.

* * *

రాత్రి పది గంటల వేళ ఎవరో గుడిసె తలుపు తోస్తే చటుక్కున కళ్ళు తెరిచింది సింహాచలం.

మడత నలగని మల్లెపువ్వులాంటి తెల్లటి పంచ లాల్చీలు ధరించి, గోల్డ్ ఫ్రేం కళ్ళ జోళ్ళు పెట్టుకున్న నలుగురైదుగురు పెద్ద మనుషులు నమస్కారం పెట్టారు. వాళ్ళ వెనక ఇస్త్రీ పైజమా లాల్చీలు ధరించిన ఒక పది మంది ఉన్నారు. మాసిపోయిన ముతక పంచెలు, బనీన్లు ధరించిన ఇద్దరు పెట్రమాక్సు లైట్లు ఎత్తి పట్టుకుని వాళ్ళకి 'దారి' చూపిస్తున్నారు. 'నమస్కారం సింహాచలం గారూ'

ఒక పెద్దమనిషి నిండుగా నవ్వేస్తూ దండం పెట్టేశాడు.

అప్పుడే అయిదేళ్ళు అయిపోయిందా అనుకుంది సింహాచలం.

"మా వోటు మాకే' వాళ్ళంతా ఒక నమూనా బాలెట్ పత్రం చూపించి తమ గుర్తు గుర్తు చేశారు.

ఇప్పటికి తాను దాదాపు అయిదుసార్లు వోటేసింది. ఇన్నిసార్లు వోటేసిన తన బ్రతుకులో మార్పు రాలేదు.

వాళ్ళు చెప్పిన అన్ని విషయాలు విన్నట్టుగా నటించింది. వాళ్ళంతా మరోసారి దండం పెట్టి మరో గుడిసెకు వెళ్ళిపోయారు.

ఆవరించి టైమెంతయిందో తెలుసుకోవడానికి ఆకాశం వంక చూస్తే పెద్ద సింహాచలానికి అన్నం పెట్టకెళ్ళ లేదన్న విషయం గుర్తుకొచ్చింది. తన మతిమరుపు తనానికి తిట్టుకుంది. పొద్దున్నేలేచి ముందుకు దానికి కూడుపట్టుకెళ్ళిన తరవాత మిగతా పనులు చూడాలని నిశ్చయించుకుంది.

* * *

ఉదయం లేస్తూనే అన్నం వండి పెద్ద టిఫిన్‌లో పెట్టుకుని బయలుదేరింది ఆస్పత్రికి. బస్సులు స్ట్రయికట! నడవక తప్పలేదు. మధ్యలో స్టూడెంట్సు(రాళ్ళ)' ఊరేగింపు అడ్డం వచ్చింది

'విద్యావిధానం మారాలి. గుమాస్తాలను ఉత్పత్తి చేసే పద్ధతి పోవాలి' అరుస్తున్నారు వాళ్ళు. ఇలాంటి ఊరేగింపులు తను చూస్తూనే ఉంది. కార్మికుల సమ్మెలు కూడా తను చూస్తూనే ఉంది

విద్యార్థులు 'బ్రెయిన్ ఫాక్టరీ' కావాలని అరుస్తున్నారు. ఇంతలో ఎవరో విద్యార్థుల మీద రాళ్ళు రువ్వారు. పోలీసులు వచ్చారు 'పోలీసులుడౌన్ డౌన్' అని నినాదాలు ఇచ్చారు విద్యార్థులు. వాళ్ళ మీద కూడా రాళ్ళు విసిరారు విద్యార్థులు. తుపాకులు తీశారు పోలీసులు. తను గాభరాగా ముందుకు పరుగెత్తింది. చేతిలో టిఫిన్ దాళ్ళి క్రింద పడి అన్నం రోడ్డు మీద చెల్లాచెదురుగా పడింది. ఎత్తే అవకాశం వోపికా లేవు. తుపాకీ కాల్పులు మొదలయ్యాయి. పరుగు పరుగున ఆస్పత్రి గేటు దగ్గరకు వచ్చింది.

హెడ్ నర్సు గేటు దగ్గరే ఎదురయింది.

'వచ్చావా? నీ గురించే ఎదురు చూస్తున్నాను'

ఎందుకన్నట్టు చూసింది సింహాచలం.

"పెద్ద సింహాచలం పోయింది."

గతుక్కుమంది 'ఎప్పుడు?'

'రాత్రి'

తన కడుపులో దేవినట్టయింది.

'పోతూ పోతూ నీ గురించి కలవరించింది. నువ్వు రావేమోనని కబురు చేద్దామనుకుంటున్నాను'

లోపలికి పరుగు తీసింది.

* * *

పెద్ద సింహాచలం పోయి వారం రోజులైంది. ఈ వారం రోజుల్లో తనకి తిండి సరిగా సయించలేదు. ఏదో బెంగ, ఎందుకో దిగులు, అవ్యక్తమైన విచారం. ఎవరి మీదో చెప్పలేని కసి. ఎన్నడూ కలగని విసుగు. అన్నిటికంటే ఒంటరితనం, తిరగబడాలని ఉద్దేశం. దేని మీద? ఎందుకు తిరగబడాలో తెలియలేదు.

వారంరోజుల్లో తన వయస్సు తొంభైకి పెరిగినట్టనిపించింది.

సాయంత్రం ఇంత ఉడకేసి కంచంలో పెట్టుకొని తినబోతూంటే సన్న సన్నగా నడుం నొప్పి ప్రారంభమయింది. కొద్ది సేపటికి పోటుగా మారింది. అన్నం తినడం పూర్తయ్యే సరికల్లా నడుంనొప్పి పూర్తిగా తనను ఆవహించింది. బట్టను పిండినట్టు ఎవరో నడుంలోని నరాలను ఉంగచుట్టి పిండుతున్నట్టనిపించింది. బాధతో మెలికలు తిరిగి పోయింది. కేకలు వేస్తూ బాధతో స్పృహ తప్పి పడిపోయింది.

* * *

సింహాచలం కళ్ళు తెరిచింది చుట్టూ చూసింది. ఆస్పత్రిలో 90వ నెంబరు బెడ్ మీద ఉంది తను, సరిగ్గా పెద్ద సింహాచలం బెడ్ మీద.

పక్కకు తిరిగి చూసింది.

దూరంగా జోగులు డిశ్చార్జి కాబోతున్న ఒక వ్యక్తి సామాన్లు సర్దుతూంది. ఆ వ్యక్తి భార్య ఒక పావలా తీసి జోగులు చేతిలో పెట్టబోయింది.

"అమ్మమ్మ ఎంత పని! అయ్యగారు నవ్వుతూ ఇంటికి వెడుతున్నారు, సంతోషంగా. ఆనందంగా ఆయన చేత్తో ఇయ్యాలి. నే నో పూట తిండి తినాలి.'

ఆ వ్యక్తికి విషయం అర్థమైంది. ఒక రూపాయి ఇవ్వ అన్నట్టు భార్య వైపు చూశాడు. రూపాయి తీసి ఇవ్వబోతే తీసుకోలేదు.

'నా నోటి ముష్టి ముండననుకున్నావా? అయ్యగారి చేత్తో ఇయ్యాల. మహా ప్రసాదంగా నే తీసుకోవాలి.'

ఆ వ్యక్తి ఉబ్బి తబ్బిబ్బైపోయాడు.

"నాకు తెలుసు మీ చేతికి ఎముక లేదు." డబ్బు తీసుకుని జోగులు మరో చోటికి వెళ్ళి పోయింది.

సింహాచలం మనసులో ఉవ్వెత్తున పలురకాల భావాలు జుమ్మన్నాయి. కిటికీ లోంచి బయటకు చూసింది.

దూరంగా వెచ్చాల దుకాణంలో పణ్యాగం పొట్లాలు కడుతున్నాడు. కందస్వామి ఏమయ్యాడో తెలియదు గానీ కందస్వామి కొడుకు అవి అమ్ముతూ పైసలు క్యాష్ బాక్సులో వేసుకుంటున్నాడు.

జోగులు స్థానంలో ఎవరో కొత్త వ్యక్తి కూచొని అడుక్కుంటూంది. నిస్పృహగా కళ్ళు మూసుకుంది.

పెద్ద సింహాచలం మంచాన పడ్డప్పుడు తను రోజూ అన్నం తెచ్చేది. మరి ఇప్పుడు తనకు తిండెవరు పెడతారు?

తను నిత్యం కమిషన్ చెల్లించిన హెడ్ నర్సు పెడుతుందా?

'గేటు సుంకం' వసూలు చేసిన వాచ్‌మెన్ పెడతాడా? పొట్లాలు కట్టే పణ్యాగం రొట్టెలు తయారు చేసే నాంచారమ్మా పెడతారా?

ఎవరు పెడతారు? ఎవరు పెట్టాలి?

సింహాచలానికి తనను వోట్లు అడగడానికి వచ్చిన వ్యక్తులు గుర్తుకొచ్చారు. కాని వాళ్ళకెరగా వోట్లు అవసరమైనప్పుడు, వోటు అడగడానికి వచ్చేరోజున 'వెండి కారేజీ'తో భోజనం పట్టుకొస్తారు.

తన ఆలోచనకు నవ్వుకుంది సింహాచలం.

మొన్నటి దాకా పెద్ద సింహాచలం ఉన్న స్థానంలో ఇప్పుడు తను! ఆ స్థానంలో జోగులు జోగులు స్థానంలో కొకరు మారుతున్నారు అంతే! మనుషుల పరిస్థితులు మాత్రం మారడం లేదు.!

సింహాచలానికి ఎప్పుడూ ఒకలాగే ఉండే బీచ్ గుర్తుకొచ్చింది. ఆస్పత్రి భవంతి, విద్యార్థుల ఊరేగింపు, కార్మికుల సమ్మె, పొట్లాలు కట్టే పణ్యాగం, రొట్టెలు తయారు చేసే నాంచారమ్మా సీలింగ్‌ఫేన్ కింద కూర్చొని డబ్బులు వసూలు చేసే కంద స్వామి. తాయారమ్మా గుర్తుకొచ్చారు.

ఆరోజు సాయంత్రం ఆరు గంటల వేళ ఆ దృశ్యాన్ని చూసి మరో సారైతే విరగబడి ఆశ్చర్య పోయేది సింహాచలం! నగలబడి నవ్వేది—ఎందుకిలా జరుగుతున్నదని తల బద్దలు కొట్టుకుని గంటల కొద్దీ ఆలోచించేది.

కాని ఇన్నేళ్ళ అనుభవంతో ఇప్పటికి జ్ఞానోదయమయిన తరవాత ఆ దృశ్యం చూసి ఆశ్చర్యపడే శక్తిని కల్పోయింది. అందుకే ఏ విధమైన భావ సంఘర్షణలకు లోను కాలేదు. ఇంతకీ ఏమిటా దృశ్యం!

పెద్ద టిఫిన్‌లో అన్నం పెట్టుకుని జోగుల చరచరా తన బెడ్ దిశ వైపు నడిచి రావడం.